## క్లుప్తంగా

### కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



**బీబీపేట:** బీఆర్ఎస్కు చెందిన బీబీపేట మాజీ సర్పంచ్ గణేష్ గౌడ్తో పాటు మరో 20 మంది ఆ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం మాజీ మంత్రి షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అ ధ్యక్షుడు సుతారి రమేష్, పీసీసీ రాష్ట్ర కార్య దర్శి ఇంద్రకరణ్రెడ్డి, లింగారెడ్డి, సలీం, నర్సిం లు, మహేష్ పాల్గొన్నారు.

### నిరుద్యోగుల కోసం 25న జాబ్ మేళా



**పెద్దకొడప్గల్:** బిచ్కుందలో ఈ నెల 25న చేప ట్టనున్న జాబ్ మేళాను నిరుద్యోగులు సద్విని యోగం చేసుకోవాలని ఎంపీపీ ప్రతాప్రెడ్డి సూచించారు. ఆదివారం ఆయన పెద్దకొడప్గ ల్లో జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్ల ఆవి ష్కరించారు. ఇతర వివరాలకు 99125 03871 నంబర్లో సంప్రదించాలని ఆయన సూచిం చారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఖండేరావు, చిన్న తక్కడ్పల్లి మాజీ సర్పంచ్ నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

### నీటిలో పడ్డ విద్యుత్ స్తంభాన్ని సరిచేయరూ?



**తాడ్వాయి:** మండలంలోని క్రిష్ణాజివాడి ఊర చెరువులో 33 కేవీ లైన్ విద్యుత్ స్తంభం పడిపో యినా ట్రాన్స్కో అధికారులు వాటి స్థానంలో మరో స్తంభాన్ని ఏర్పాటు చేయడం మరచి పోయారు. మరికొన్ని స్తంభాలు కూడా పడిపో యే పరిస్థితి నెలకొందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

### నిత్యం ప్రమాదం.. పట్టించుకునేదెవరు?



**మద్నూర్:** మండల కేంద్రంలోని జాతీయ రహ దారిపై ఏర్పడిన గుంతలను పూడ్చక పోవడం తో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటు న్నాయి. మద్నూర్ పాత బస్టాండ్ వద్ద ప్రమాద కరంగా గుంత ఏర్పడినా కనీసం మొరం కూడా వేయడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### రుగ్మతల నివారణకు మట్టిస్నానం



**కామారెడ్డి రూరల్:** శారీరక రుగ్మతల నివార ణకు మట్టిస్నానం ఎంతో మేలు చేస్తుందని స్విమ్మింగ్ గ్రూప్ సభ్యుడు రాములు తెలి పారు. ఆదివారం కామారెడ్డి పెద్ద చెరువు వద్ద వనమూలికలతో తయారు చేసిన ముల్తాన్ మట్టితో పలువురు స్నానాలు చేశారు. కార్య క్రమంలో భాస్కర్రావు, నారాయణరెడ్డి, లిం గం, తిరుపతిరెడ్డి, రాజిరెడ్డి, సంజీవరెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

### ధాన్యం కేంద్రాలకు లారీల తరలింపు



**పిట్లం:** మండల కేంద్రమైన పిట్లం జాతీయ రహదారిపై ఖాళీగా వెళ్తున్న లారీలను అధికా రులు ఆపి ధాన్యం తరలించేందుకు వాటిని ధా న్యం కొనుగోలు కేంద్రాలకు పంపారు. సహ కార సంఘం కార్యదర్శి సంతోష్ రెడ్డి మాట్లా డుతూ ధాన్యం తరలింపునకు లారీల కొరత ఏర్పడిందని అన్నారు. అందుకోసం ఆర్టీవో రజిని తన సిబ్బందితో కలిసి లారీలను ఆపి కొ నుగోలు కేంద్రాలకు పంపినట్లు పేర్కొన్నారు.

# హరితహారానికి పండ్ల మొక్కలు

- ఊరికో నర్సరీ ఏర్పాటు
- మొక్కలు ఎండిపోకుండా పర్యవేక్షిస్తున్న అధికారులు
- వర్షాలు పడగానే నాటేందుకు సమాయత్తం



సదాశివనగర్లో నర్సరీలో పెంచుతున్న మొక్కలు

**సదాశివనగర్:** మండలంలోని అన్ని గ్రామాల్లో హరి తహారం కార్యక్రమం కింద మొక్కలు నాటేందుకు ఏర్పాటు చేసిన నర్సరీలు పచ్చదనాన్ని సంతరించు కున్నాయి. వర్షాలు రాగానే పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు అధికారులు సమాయత్తం అవుతున్నా రు. ఇందుకు గాను నర్సరీల్లో మొక్కలను సిద్ధం చే స్తున్నారు. నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా ఎ ప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తున్నారు. మం డలంలో అన్ని పంచాయతీల్లోనూ నర్సరీలను ఏ ర్పాటు చేశారు. కొత్త పంచాయితీ రాజ్ చట్టం ప్ర కారం హరితహారంలో సర్పంచ్తో పాటు పంచా యతీ కార్యదర్శు లకు ప్రభుత్వం భాగస్వాములను చేసింది. ఎర్రమ ట్టి, పశువుల పేడ మిశ్రమాన్ని ఉప యోగించి మొక్కలను పెంచుతున్నారు. ఎండతీ వ్రత నుంచి కాపాడేందుకు షేడ్ నెట్స్ వేశారు. ఈ సారి దానిమ్మ, జామ, గుల్మోహర్, కరివేపాకు, మునగ, చింత, బొప్పాయి, వంటి పండ్ల మొక్కల తో పాటు అలంకరణకు ఉపయోగించే మొక్కలు, ప్రజలకు నీడనిచ్చే మొక్కలు, ఫలాలను అందించే మొక్కలు పెంచు తున్నారు. అదే విధంగా గోరిం టాకు, టేకు, శిషు, మహాగని, టేకోమోర్, పారిజా తం, ఉసిరి, జామ, కర్జూర, దానిమ్మ, నిమ్మ, బొ ప్పాయి, వెదురు, మునగ, సంపంగితో పాటు 20 రకరాల మొక్కలు పెంచుతున్నారు.

### ప్రత్యేక దృష్టి



గ్రామంలో పచ్చదనం పెంచ డమే లక్ష్యంగా మొక్కల పెంప కంపై ప్రత్యేక దృష్టి సారించాం. నర్సరీలోని ప్రతి మొక్కను బతికే విధంగా చర్యలు తీసుకుంటు న్నాం. నిరంతరం నీటి తడులను అందిస్తు, ఎండ నుంచి రక్షణ కల్పిస్తున్నాం.

–బద్దం శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్, సదాశివనగర్

### నిరంతర పర్యవేక్షణ



నర్సరీల్లోని మొక్కలు ఎండి పోకుండా ఉండేం దుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. వర్షా లు పడగానే మొక్కలు నా టేందుకు సిద్ధం చేస్తు న్నాం. మండలంలో 1.94 లక్షల మొక్కలను పెంచుతున్నాం. –మధు, ఏపీవో, సదాశివనగర్

## పాఠశాలకు స్థలం కేటాయించాలని వినతి



ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న అధికారులు

**బిచ్కుంద:** మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలకు ఐదెకరాల స్థలం కేంటాయించాలని గురుకుల పాఠశాల విజిలెన్స్ అధికారులు మహ్మద్ జీయా, హమీదుద్దిన్ ఎమ్మెల్యే హన్మంత్ సింధేను కలిసి కోరారు. ఆదివారం పాఠశాలను తనిఖీ చేసి అనంతరం వారు ఎమ్మెల్యేను కలిశారు. రెవెన్యూ అధికారులతో చర్చించి స్థలం కెటాయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

**విజిలెన్స్ అధికారుల తనిఖీ..**

మైనార్టీ గురుకుల పాఠశాలను విజిలెన్స్ అధి కారులు తనిఖీ చేశారు. ప్రిన్సిపాల్ అసదుల్లాతో మాట్లాడి ఇతర సమస్యలు తెలుసుకున్నారు. శుభ్రత పాటించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుం డా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

## వ్యర్థాలతో అనారోగ్యానికి గురైనా పట్టించుకోరా?



నిరసన దీక్షలో కూర్చున్న యూత్ క్లబ్ సభ్యులు

**భిక్కనూరు:** ఎంఎస్ఎన్ ఫ్యాక్టరీ ద్వారా వెలువడే వ్యర్థ పదార్థాలతో ప్రజలు అనారోగ్యానికి గురౌ తున్నా అధికారులు, ప్రజాప్రనిధులు పట్టించుకోక పోవడం దారుణమని కాచాపూర్ గ్రామస్తులు ఆవే దన వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీ నుంచి వచ్చే వ్యర్థాలను నివారించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరసన దీక్షలు 27వ రోజుకు చేరుకున్నాయి. ఆదివారం యూత్ క్లబ్ సభ్యులు నిరసన దీక్షలో కూర్చున్నారు.

## హెల్మెట్ ధరించకపోతే కేసుల నమోదు



**రాజంపేట:** ద్విచక్ర వాహ నదారులు హెల్మెట్ తప్ప కుండా ధరించాలని లేక పోతే కేసులు నమోదు చేస్తామని ఎస్సై రాజు పేర్కొన్నారు. ఆదివారం రాజంపేట శివారులో ఆయన ఏఎస్సై రఘుతో కలిసి వాహనాల తనిఖీ చేశారు. వాహనానికి సం బంధించిన ధృవ పత్రాలను తమ వెంట ఉంచుకో వాలని సూచించారు.

**ఎల్లారెడ్డి రూరల్:** వాహనదారులు ట్రాఫిక్ నిబంధ నలు పాటించాలని ఎస్సై గణేష్ అన్నారు. ఆది వారం ఎల్లారెడ్డి పట్టణంలో వాహనాల తనిఖీ నిర్వ హించారు. రాంగ్ రూట్లో వాహనాలను నడపవద్ద ని, నంబర్ ప్లేట్ లేకుండా వాహనాల్లో తిరగ కూడ దని ఆయన సూచించారు.

## విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



**భిక్కనూరు:** పదో తరగతిలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ముదిరాజ్ ఉద్యోగుల సం క్షేమ సంఘం ఆద్వర్యంలో ఆదివారం సన్మానించా రు. విద్యార్థులు బండి స్వాతి, యెంగమ్ అర్జున్, సాయితేజ, బత్తుల అనూషలను సన్మానించి జ్ఞాపి కను అందజేశారు. ముదిరాజ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు గంగళ్ల స్వా మి, కోశా ధికారి ఉప్పరి బాల శ్రీకాంత్, సింగిల్ విండో చై ర్మన్ గంగళ్ల భూమయ్య, ప్రతినిధులు గజ్జెల భిక్షప తి దేవుని సాయిలు, పున్న లక్ష్మినారాయణ, ఉప్పరి యాదగిరి, వేణుకుమార్ పాల్గొన్నారు.

## శిథిల భవనం.. విష పురుగులకు నిలయం



దోమకొండలో శిథిలావస్థలో ఉన్న భవనం

**దోమకొండ:** శిథిలావస్థలకు చేరిన భవనాలు తొల గించక పోవడంతో సర్పాలకు నిలయాలుగా మారాయి. దోమకొండలోని పాత పోలీస్స్టేషన్ భ వనం శిథిలావస్థకు చేరుకుంది. వాటి చుట్టుపక్కల నివాస గృహాలతో పాటు అంగన్వాడీ కేంద్రం ఉం డటంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం సంభవిస్తుం దోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి శిథిలావస్థకు చేరిన భవ నాన్ని కూల్చివేయాలని స్థానికులు కోరుతున్నారు.

## రాజీవ్ గాంధీకి నివాళి



అంతంపల్లిలో రాజీవ్గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**భిక్కనూరు:** మాజీ ప్రధాని రాజీవ్గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు భిక్కనూరు, తిప్పాపూర్, రామేశ్వర్పల్లి, అంతంపల్లి గ్రామాల్లో ఆయన విగ్రహాలు, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరన్రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్రెడ్డి, కిసాన్విభాగం జిల్లా ఉపా ధ్యక్షుడు కుంట లింగారెడ్డి, మండల అధ్యక్షుడు బీం రెడ్డి, నాయకులు బల్యాల సుదర్శన్, ఎడ్ల రాజిరెడ్డి, శ్రీనివాస్రెడ్డి, సిద్ధగౌడ్, కర్నాల శ్రీనివాస్, సిద్దరా ములు, దుర్గయ్య కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**ఎల్లారెడ్డి:** పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఆ పార్టీ నాయకులు రాజీవ్గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్ర మంలో వైస్ ఎంపీపీ నర్సింలు, జనార్దన్రెడ్డి, అఫీ జ్, శ్రీనివాస్రెడ్డి, కాశీరాం పాల్గొన్నారు.

## పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి



ఆత్మకూరులో పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

**నాగిరెడ్డిపేట:** ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలలో భాగంగా రోడ్లు, డ్రైయినేజీలు శుభ్రం చేయాలని ఎంపీపీ రాజ్దాస్, ఎంపీడీవో రఘు, ఎంపీఓ శ్రీని వాస్ సిబ్బందికి సూచించారు. మండలంలోని జలా ల్పూర్, ఆత్మకూరు గ్రామాలలో చేపట్టిన పారిశుధ్య పనులను వారు పరిశీలించారు. కార్యక్రమంలో ఆత్మకూరు, జలాల్పూర్ సర్పంచ్లు బాల్రెడ్డి, కృ ష్ణ, పంచాయతీ కార్యదర్శులు మల్లికార్జున్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఎల్లారెడ్డి రూరల్:** ప్రతి ఒక్కరు పరిసరాలను శుభ్రం గా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ సూచించారు. మేరీ లైఫ్.. మేరా స్వచ్ఛ్ షేహర్ కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రజలకు అవగా హన కల్పించారు. ఇంటి పరిసరాలు, వీధులను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరి చేరవని ఆయన పేర్కొన్నారు.

# పేదలకు సొంతింటి కల నెరవేరుస్తాం



పూజా కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

**నిజాంసాగర్:** పేదల సొంతింటి కల నెరవేర్చేం దుకు వీలుగా సొంత స్థలం ఉన్న వారు ఇళ్లు నిర్మిం చుకుంటే ప్రభుత్వం రూ. 3 లక్షలు సహాయం చే స్తోందని జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ సింధే అన్నా రు. ఆదివారం మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రా మంలో అంజనాద్రి ఆలయ నిర్మాణకర్త కిశోర్కు మార్ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ దఫేదార్ శోభతో కలిసి ఎమ్మెల్యే హాజ రయ్యారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ దఫే దార్ రాజు, సీడీసీ చైర్మన్ గంగారెడ్డి, బీఆర్ఎస్ మం డల అధ్యక్షుడు సాదుల సత్యనారాయణ, మార్కెట్ కమి టీ వైస్ చైర్మన్ గైని విఠల్, సర్పంచ్ బాలయ్య, ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నైతిక విలువలతో ఉత్తమ సమాజ నిర్మాణం

- పిల్లల్లో నైతిక విలువలను పెంపొందించడం అభినందనీయం



వేసవి శిక్షణా శిబిరంలో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్

**కామారెడ్డి అర్బన్:** చిన్నారుల్లో నైతిక విలువలు పెం పొందించడంతో పాటు ధ్యానం తదితర క్రీడలను పరిచయం చేసేందుకు ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వేసవి శిబిరం నిర్వహించడం అభినందనీయం అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పి.రాజేశ్వర్ అన్నారు. ఆదివారం స్థానిక ఓంశాంతి కేంద్రంలో బాలల బం గారు భవిష్యత్తు వేసవి శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ చిన్నతనంలో పిల్లలకు నైతిక విలు వలు నేర్పడం ద్వారా భవిష్యత్తులో ఉత్తమ సమాజ నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం ప్రతిభ చూపిన చిన్నారులకు బహుమతులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరీయ విశ్వవి ద్యాలయం ఇంచార్జి జయదీదీ, బ్రహ్మకుమారీలు సంతోషిణి, లలిత, చంద్రకళ, కవిత తదితరులు పాల్గొన్నారు.

## అర్ధంతరంగా ఆగిన పనులు



ఎర్రాపహాడ్లో పిల్లర్ల దశలోనే ఆగిపోయిన అంగన్వాడీ భవన నిర్మాణ పనులు

**తాడ్వాయి:** మండలంలోని పలు అంగన్వాడీ భవన నిర్మాణ పనులను అర్థాంతరంగా నిలిపివేశారు. తాడ్వాయి, ఎర్రాపహాడ్, క్రిష్ణాజివాడి, సోమారం లో నాలుగేళ్ల కిందట పనులు ప్రారంభించిన కాం ట్రాక్టర్లు ఆ తర్వాత నిర్మాణాలు చేపట్టకుండా చేతు లెత్తేశారు. కొన్ని బేస్మెంట్ లెవల్, మరికొన్ని చోట్ల పిల్లర్లు వేసి పనులు చేపట్టకుండా వదిలేశారు. ఆయా గ్రామాల్లో అరకొర వసతుల్లో ఉన్న అద్దెభవ నాల్లో అంగన్వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్నారు. దీంతో అంగన్వాడి టీచర్లు, విద్యార్థులు, బాలిం తలు, గర్భిణులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి అర్థాంతరంగా ఆగిపోయిన అంగన్వాడీ భవన నిర్మాణాలు పూర్తి చేయాలని కోరుతున్నారు.

# తవ్వుకునోళ్లకు తవ్వుకున్నంత!

- గుట్టలు మాయం అవుతున్నా పట్టించుకోని అధికారులు



జేసీబీతో గుట్టను చదును చేస్తున్న దృశ్యం



మట్టిని తవ్వగా సగం మాయమైన గుట్ట



తాడ్వాయిలో టాక్టర్లతో తరలిస్తున్న మట్టి

**నస్రుల్లాబాద్(బీర్కూర్):** బీర్కూర్ మండలంలోని బైరాపూర్ గ్రామంలో శ్రీ విఠల్ రుక్మిణీ మందిరం ఎదురుగా ఉన్న గుట్టను స్థానికంగా ఉన్న కొందరు నాయకులు కబ్జా చేసి జేసీబీల సహాయంతో యథేచ్ఛగా మట్టిని తరలిస్తున్నారు. అధికారులు కూడా ఆయనకు సహకరిస్తున్నారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. అందుకే గుట్ట ప్రాంతంలో హరిత హారంలో భాగంగా ఫారెస్టు అధికారులు నాటిన మొక్కలను సైతం జేసీబీతో తొలగించి కబ్జాకు పాల్పడుతున్నా అడిగేవారే లేకుండా పోయారు.

**జోరుగా చెరువు మట్టి తరలింపు**

**తాడ్వాయి:** మండల కేంద్రమైన తాడ్వాయి శబరి మాత చెరువులో ఉన్న మట్టిని వాహనాల ద్వారా జోరుగా తరలిస్తున్నారు. నాలుగు రోజుల నుంచి టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా మట్టిని పొలాలకు తరలి స్తున్నారు. 20 ఏళ్లుగా చెరువులో పేరుకు పోయిన మట్టి వ్యవసాయ భూములకు వినియోగిస్తున్నట్లు స్థానికులు తెలిపారు.

## ఆధ్యాత్మికం

**■ ఘనంగా బోనాల పండుగ**



**తాడ్వాయి:** మండల కేంద్రమైన తాడ్వాయిలో ఆది వారం బోనాల పండుగను ఘనంగా నిర్వహిం చారు. మహిళలు బోనాలను అందంగా అలంకరిం చి ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవతలకు సమర్పించారు.

**■ ఎల్లమ్మ అమ్మవారికి..**



**పెద్దకొడప్గల్:** మండలంలోని కాటేపల్లిలో జై గౌడ్ సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం బోనాలు సమర్పించారు. పంటలు సమృద్ధిగా పండాలని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జై గౌ డ సంఘం మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు రామాగౌడ్తో పాటు పలు వురు స్థానికులు పాల్గొన్నారు.

**■ నల్లపోచమ్మ ఉత్సవాలు..**



**నిజాంసాగర్:** నల్లపోచమ్మ ఉత్సవాల్లో భాగంగా మండలంలోని ఒడ్డేపల్లి గ్రామంలో ఎడ్ల బండ్లు, బోనాల జాతరను సర్పంచ్ చాకలి సంధ్యారాణి ప్రారంభించారు. ఎడ్లబండ్లు, ట్రాక్టర్లను అందంగా అలంకరించి ర్యాలీ నిర్వహించి అనంతరం నల్ల పోచమ్మ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించి అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమం లో నాయకులు ప్రజా పండరి, గోరేబాయి, బొజ్జ అంజయ్య, రాజరాం, రాములునాయక్, గంగాధర్ తదితరులు ఉన్నారు.

**■ నృసింహుడి ఆలయంలో భక్తుల సందడి**

**మాచారెడ్డి:** చుక్కాపూర్ లక్ష్మీనర్సింహస్వామి ఆల యంలో భక్తుల సందడి నెలకొంది. పలువురు భ క్తులు పుట్టు వెంట్రుకలు సమర్పించారు. కార్యక్ర మంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కమలాకర్ రెడ్డి, ఈవో ప్రభురాంచంద్రం, అర్చకులు శ్రీనివాస చార్యులు, నర్సింహా చార్యులు, పరంధామ చార్యు లు, సంజీవ చార్యులు పాల్గొన్నారు.

**■ దైవనామ స్మరణతో మానసిక ప్రశాంతత**



**భిక్కనూరు:** దైనామ స్మరణతో మానసిక ప్రశాం తత చేకూరుతుందని బీజేపీ నియోజక వర్గం ఇంచా ర్జి కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. మండలం భాగిర్తిపల్లి నల్ల పోచమ్మ ఆలయ ధర్మశాల నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు. కార్యక్ర మంలో బీజేపీ మండల అధ్యక్షుడు రమేశ్రెడ్డి, నాయకులు శ్రీనివాస్రెడ్డి, రవీందర్రెడ్డి, సిద్ధు తది తరులు పాల్గొన్నారు.

## సంక్షిప్తం

**ఐటీఐలో అడ్మిషన్లు ప్రారంభం**

**బిచ్కుంద:** మండల కేంద్రమైన బిచ్కుంద ఐటీఐలో అడ్మి షన్లు ప్రారంభమయ్యాయని ఐటీఐ ప్రిన్సిపాల్ వెంటక శివ రావు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఆన్లైన్లో దరఖాస్తు చేసు కోవాలని సూచించారు.

**లయన్స్ క్లబ్ అధ్యక్షుడికి సన్మానం**

**పిట్లం:** మండలంలోని అన్నారంకు చెందిన యస్వి కిషన్ పిట్లం లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నిక అవడంతో ఆ గ్రామానికి చెందిన పలువురు సన్మానించారు. అత్యవసర పరిస్థితుల్లో సహాయ సహకారాల కోసం సంప్రదించవచ్చని కిషన్ సూచించారు. కార్యక్రమంలో స్థానికులు వెంకట్రాం రెడ్డి, హ న్మంత్ రెడ్డి, దస్తాగౌడ్, విఠల్ పాల్గొన్నారు.

**శ్మశాన వాటిక అభివృద్ధికి విరాళం**

**కామారెడ్డి రూరల్:** మున్సిపల్ పరిధిలోని 12వ వార్డుకు చెం దిన హరిహర సిండికేట్ సభ్యులు ఆదివారం స్మశాన వాటిక అభివృద్ధి కోసం రూ.51 వేల విరాళాన్ని కౌన్సిలర్ కాసర్ల గోదావరి స్వామి, మాజీ సర్పంచ్ నిట్టు వెంకట్రావు ఆధ్వ ర్యంలో అందించారు. కార్యక్రమంలో హరి హర సిండికేట్ సభ్యులు పండరి, కొండల్రెడ్డి, క్రిష్టామూర్తి, పాలరాజు, పాల రాజుగౌడ్, సాయిలు, రాజేశ్వర్గౌడ్, ద్యావరి నరేష్, సోంటికె మల్లేష్ పాల్గొన్నారు.

**యాదవ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు**

**కామారెడ్డి అర్బన్:** యాదవ సంఘం (ఎస్) ఆధ్వర్యంలో జి ల్లాలోని యాదవ కులానికి చెందిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు యెట్టం సాయన్న యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్యా దవ్ తెలిపారు. 2022–23లో 10వ తరగతిలో 9 జీపీఏ, ఇం టర్లో 90 శాతం మార్కులు సాధించిన విద్యార్థులు ఈనెల 28లోగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. వివరా లకు 95052 00165, 94410 46994 నంబర్లలో సంప్రదిం చాలని సూచించారు.

**ఎల్వోసీ అందజేత**

**సదాశివనగర్:** మండలంలోని లక్ష్మినాయక్ తండాలో ఆది వారం ఓ బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులు రూ. 2.50 లక్షల విలువ చేసే ఎల్వోసీని అందజేశారు. తండాకు చెందిన మాలోత్ నీల కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతోంది. మెరుగైన చికిత్స కోసం సహాయం అందించా లని ఎమ్మెల్యే జాజాల సురేందర్ను కోరగా ఆయన స్పందిం చి సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా ఎల్వోసీని అందజేశారు. సర్పంచ్ మోహన్ సింగ్, నాయకులు శ్రీనివాస్ నాయక్, శం కర్ నాయక్, సురేందర్ నాయక్, రమేశ్ నాయక్, మంగ్య నాయక్, వసంత్ నాయక్, సక్రు నాయక్లు పాల్గొన్నారు.

**షబ్బీర్ అలీ విజయం కోసం పాదయాత్ర**

**బీబీపేట:** రానున్న ఎన్నికల్లో మాజీ మంత్రి షబ్బీర్ అలీ విజయం కోరుతూ మండలంలోని ఉప్పర్పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బాబు చెప్పులు లేకుండా కొం డగట్టు వరకు కాలినడకన పాదయాత్ర చేపట్టారు. నాయ కులు సుతారి రమేష్, భూమాగౌడ్ పాల్గొన్నారు.

**నేటి నుంచి దేవాలయ పునరుద్ధరణ ఉత్సవాలు**

**కామారెడ్డి అర్బన్:** కామారెడ్డి పెద్దబజారు పాత హన్మాన్ దేవాలయం పునరుద్ధరణ, శ్రీశివపంచాయతన దేవతామూ ర్తి స్థిర ప్రతిష్ఠాపన ఉత్సవాలు సోమవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు పాత హన్మాన్ సేవా కమిటీ, పునర్నిర్మాణ కమిటీ, అభివృద్ధి కమిటీ సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.